రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ హరిప్రియ

శామీర్‌పేట, మే 9 : రైతులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని మేడ్చల్ –మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ జేఎల్‌బీ హరిప్రియ అన్నారు. శామీర్‌పేట, అలియాబాద్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌర సరఫరాల మేనేజర్ ఎల్.సుగుణభాయితో కలిసి శుక్రవారం సందర్శించారు. వడ్లను తడి, తాలు, దుమ్ము లేకుండా తూర్పారబట్టి, ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. వరి కోత సమయంలో వరినూర్పిడి యంత్రాల వారితో మాట్లాడి క్రమపద్ధతిలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి వచ్చే విధంగా చూసుకోవాలని సూచించారు. రైతులు ధాన్యం అమ్మిన 48 గంటల్లో నేరుగా ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. హమాలీలను సమకూర్చుకోవాలని తాగునీటిని అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, తాసీల్దార్ యాదగిరి రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

మేడ్చల్ రూరల్ : మేడ్చల్ మండలంలోని అకుర్జాపేట్ గ్రామం, పోచంపల్లి గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సహకారంతో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ.. వ్యవసాయ సాగులో యూరియా వాడకాన్ని తగ్గించాలని, సాగునీటిని ఆదా చేయాలని సూచించారు. సాగులో పంట మార్పిడితో చీడపీడలను తగ్గించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వరప్రసాద్, వసంత, సంతోషి లావణ్య, మండల వ్యవసాయ విస్తరణ అధికారి తేజస్విని, రైతులు శ్రీనివాస్, పద్మారావు, రమేశ్ పాల్గొన్నారు.

కృష్ణానగర్‌లో పార్కు అభివృద్ధికి చర్యలు

పార్కు స్థలాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ స్వర్ణరాజు, డీఈఈ బాలకృష్ణ, కాలనీవాసులు

కాప్రా, మే 9 : కాప్రా డివిజన్ ఎల్లారెడ్డిగూడ సమీపంలోని కృష్ణానగర్‌లో కాలనీకి చెందిన ఖాళీస్థలంలో పార్కును అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడ్తున్నారు. కార్పొరేటర్ స్వర్ణరాజు, కాప్రా సర్కిల్ డీఈఈ బాలకృష్ణ, ఏఈ సూరజ్, కాలనీవాసులు శుక్రవారం సదరు పార్కు స్థలాన్ని పరిశీలించారు. పార్కును అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. రూ.48 లక్షలతో ప్రతిపాదనలు రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు డీఈఈ తెలిపారు. కార్యక్రమంలో పి.మల్లారెడ్డి, పవన్, కాలనీవాసులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

జగద్గిరిగుట్ట : ఈ నెల 20న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నేతలు కోరారు. కార్యక్రమ వివరాలతో కూడిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్‌లో ఆవిష్కరించారు. కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న లేబర్ కోడ్‌లు రద్దు, కార్మిక చట్టాల అమలుతోపాటు ఈఎస్ఐ ,పీఎఫ్ ,పెన్షన్ అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు అన్ని వర్గాల ప్రజలతో కలసి ఉద్యమిస్తామన్నారు. యేసు రత్నం, హరినాథరావు, రాములు, ముసలయ్య సామెల్ తదితరులు పాల్గొన్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టాలి

నేరేడ్‌మెట్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలోని కాలనీల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు చర్యలు తీసుకోవాలని, తాగునీరు సరఫరా మెరుగుపరచాలని కోరుతూ ఖైరతాబాద్‌లోని వాటర్ వర్క్స్ జీఎం అశోక్ రెడ్డిని శుక్రవారం గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. పలు ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

తూంకుంట ఇన్‌చార్జి టీపీవోగా అంకం శ్రీధర్

శామీర్‌పేట : తూంకుంట మున్సిపల్ ఇన్‌చార్జి టీపీవోగా శుక్రవారం అంకం శ్రీధర్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుత ఇన్‌చార్జి టీపీవో కృష్ణవేణి బదిలీపై వెళ్లడంతో దేవరకొండ టీపీవో విధులు నిర్వహిస్తున్న శ్రీధర్‌ను నియమించారు. మున్సిపల్ అభివృద్ధికి పట్టణ ప్రజలు కృషి చేయాలని అధికారుల సూచనలు, సలహాలతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

వైద్య సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఉమాగౌరి

మేడ్చల్, మే 9 : వైద్య సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఉమాగౌరి అన్నారు. మేడ్చల్‌లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సేవల జిల్లా కో – ఆర్డినేటర్ డాక్టర్ సునీతతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ.. వైద్య శాఖలో పని చేసే ప్రతిఒక్కరూ సేవా దృక్పథంతో పని చేసి, జిల్లా ఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. నిబద్ధతతో పనిచేసి, ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలన్నారు. గర్భిణులకు మెరుగైన సేవలు, పిల్లల టీకా కార్యక్రమాలపై దృష్టిపెట్టాలని సిబ్బందికి డీఎంహెచ్‌వో ఉమాగౌరి సూచించారు.సమావేశంలో వైద్య సేవల మెరుగుదల, తక్కువ సమయంలో అత్యవసర చికిత్స అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, సిబ్బందికి నిబంధనలపై అవగాహన పెంపొందించేందుకు శిక్షణ కార్యక్రమాలపై చర్చించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కీసర, మే 9 : యాద్గార్‌పల్లి ఫీడర్ పరిధిలో నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మురళీకృష్ణ తెలిపారు. 11కేవీ యాద్గార్‌పల్లి ఫీడర్ మరమ్మతులుఉన్నందున ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు యాద్గార్‌పల్లి, చిత్తారమ్మ టెంపుల్, టింబర్ డిపో, ఎస్సీ కాలనీ, రామస్వామి కాలనీ, యాద్గార్‌పల్లి అగ్రికల్చర్ ఏరియాల్లో, 11కేవీ తిమ్మాయిపల్లి ఫీడర్ పరిధిలో తిమ్మాయిపల్లి, నర్సంపల్లి, ధర్మారం, తిమ్మాయిపల్లి అగ్రికల్చర్, 11కేవీ చీర్యాల్ ఫీడర్ పరిధిలో చీర్యాల్, టీపీఎస్ పుష్ప నగర్, ఎస్ఎల్ఎన్ఎస్ ఎన్‌క్లేవ్, బజాజ్ ఎన్‌క్లేవ్, ఎంఎల్ఆర్ కాలనీ, గణేశ్ టాన్‌షిప్, ఎన్ఎస్ఆర్ బృందావనం, గాంధీబొమ్మ, రామారావు అగ్రికల్చర్, 11కేవీ పాత కలెక్టరేట్ ఆఫీస్ ఫీడర్ పరిధిలో నూకల గూడెం, రెడ్డిగూడెం, కీసరగుట్ట పాదాలు, కీసరగుట్ట కమాన్ ఏరియాల్లో విద్యుత్ కోత విధిస్తున్నామన్నారు.

సత్వరమే భూ సమస్యలు పరిష్కారం

మేడ్చల్ కలెక్టరేట్ : సత్వరమే భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తాసీల్దార్ అశోక్ అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని బోగారం, నాగారంలో శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. తాసీల్దార్ మాట్లాడుతూ.. ప్రజలు తమకు ఉన్న సమస్యలపై దరఖాస్తులను అందజేస్తే పరిశీలించి, పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. 15 రోజుల్లో దరఖాస్తులన్నింటిపై విచారణ పూర్తి చేశామన్నారు. బోగారంలో నిర్వహించిన సదస్సుకు 88, నాగారం సదస్సుకు 37 దరఖాస్తులు వచ్చాయి.

సీబీఐ మేనేజర్‌గా మాధురి

శామీర్‌పేట : సెంట్రల్ బ్యాంక్ ఇండియా అలియాబాద్ బ్రాంచ్ మేనేజర్‌గా శుక్రవారం మాధురి బాధ్యతలు చేపట్టారు. గ్రామస్తులు, ప్రజలందరికీ సకాలంలో రుణాలు మంజూరు చేయాలని కోరారు. శ్రీహరి, తంటం శ్రవణ్‌కుమార్, మల్లేశ్‌యాదవ్, వెంకటేశ్, జగదీశ్ గౌడ్, అశోక్‌లు ఆత్మీయ సన్మానం చేశారు. క్రాప్‌లోన్, రాజీవ్ యువ వికాసం, పర్సనల్, హౌసింగ్ లోన్ సదుపాయం కల్పించడంతో పాటు

దూర విద్య డిగ్రీ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ దూర విద్యా కేంద్రమైన ప్రొఫెసర్ జి.రామ్‌రెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్ సీడీఈ) ద్వారా అందించే డిగ్రీ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం, బీబీఏ తదితర కోర్సుల మొదటి, రెండు, మూడో సంవత్సరం రెగ్యులర్, బ్యాక్ లాగ్ పరీక్షలను ఈ నెల 29వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

తాగునీటి సమస్యను పరిష్కరిస్తా..

చర్లపల్లి, మే 9 : తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని చర్లపల్లి కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాడింగ్ కమిటీ సభ్యురాలు బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం కుషాయిగూడ బస్‌స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన బోరు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లో సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు చల్లా ప్రభాకర్, నాగిళ్ల బాల్‌రెడ్డి, బత్తుల శ్రీకాంత్‌యాదవ్, రాజుగౌడ్, గణేశ్ పాల్గొన్నారు.

వీర జవాన్‌కు ఘన నివాళి

కీసర : నక్సలైట్లు పేల్చిన మందుపాతకు బలై వీరమరణం పొందిన ఘట్‌కేసర్ నివాసి తిక్క సందీప్‌కు కీసర ప్రధాన చౌరస్తాలో మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం సందీప్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, సంఘం నాయకులు మంచాల పెంటయ్య, కట్ట శంకరయ్య, గుర్రం శ్రీధర్‌రెడ్డి, భంటు శ్రీనివాస్, ఎర్ర సాయిలు, ఎంకిరాల నర్సింగ్‌రావు, తుడుం ఆగమయ్య, పూంద్రు రాకేశ్, సుమన్ బన్నీ, శ్రీరాములు, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ కనుకుంట గ్రామం, గుమ్మడిదల మండలం, సంగారెడ్డి జిల్లా వద్ద గల సర్వే నెం.129లో ఎక.20-37 గుంటలు, సర్వే నెం.130లో ఎక.6-39 గుంటలు, సర్వే నెం.977లో ఎక.7-36 గుంటలు, సర్వే నెం.167లో ఎక.2-38 గుంటలు, సర్వే నెం.169లో ఎక.0-20 గుంటలు, సర్వే నెం.987లో ఎక.1-25 గుంటలు, సర్వే నెం.977లో ఎక.1.12.5 గుంటలు, సర్వే నెం.979లో ఎక.1-02.5 గుంటలు, సర్వే నెం.130లో ఎక.0-20 గుంటలు, సర్వే నెం.132/A/1లో ఎక.1-12 గుంటలు మరియు సర్వే నెం.141/Aలో ఎక.13-04 గుంటలు విస్తీర్ణం గల ఎక. 58-00 గుంటలు మొత్తం విస్తీర్ణపు భూమి (Col.S.B. నాయర్‌కి స్వంతమైనది మరియు స్వాధీనతలో కలదు)ని మరియు కనుకుంట గ్రామం, గుమ్మడిదల మండలం, సంగారెడ్డి జిల్లా వద్ద గల సర్వే నెం.146Bలో ఎక.5-34 గుంటలు, సర్వే నెం.147/B/2లో ఎక.4-05 గుంటలు, సర్వే నెం.146Aలో ఎక.5-35 గుంటలు, సర్వే నెం.147/A2లో ఎక.4-06 గుంటలు, సర్వే నెం.141/A2లో ఎక.2-09 గుంటలు, సర్వే నెం.171లో ఎక.10-05 గుంటలు, సర్వే నెం.175లో ఎక.1-08 గుంటలు, సర్వే నెం.175/Gలో ఎక.1-01 గుంటలు, సర్వే నెం.178Gలో ఎక.0-21 గుంటలు, సర్వే నెం.179/Hలో ఎక.0-23 గుంటలు, సర్వే నెం.175Cలో ఎక.0-39 గుంటలు, సర్వే నెం.175Aలో ఎక.0-14 గుంటలు, సర్వే నెం.175Dలో ఎక.0-34 గుంటలు, సర్వే నెం.175Dలో ఎక.0-26 గుంటలు, సర్వే నెం.171Cలో ఎక.0-26 గుంటలు, సర్వే నెం.171Dలో ఎక.0-20 గుంటలు మరియు సర్వే నెం.175/LUలో ఎక.1-24 గుంటలు విస్తీర్ణం గల ఎక. 48-38 గుంటలు మొత్తం విస్తీర్ణపు భూమి (శ్రీమతి రాధిక నాయర్‌కి స్వంతమైనది మరియు స్వాధీనతలో కలదు)ని డెవలప్‌మెంట్ చేపట్టాలని ఉద్దేశిస్తున్నారు.

ఎవరికైనా పైన తెలిపిన సదరు భూమిపై ఏదేని క్లెయిమ్‌లు, ట్రిటిల్స్, ప్రయోజనం లేదా ప్రతిపాదిత డెవలప్‌మెంట్‌కు ఏదేని అభ్యంతరం కలిగి ఉన్నచో, వారు ఈ ప్రచురణ తేదీనుండి 7 (ఏడు) రోజులలోగా దిగువ సంతకందారుకు వారి అభ్యంతరాలను పంపాల్సిందిగా సూచించడమైనది. లేనిచో, నా క్లయింట్ సదరు ఆస్తి ప్రతిపాదిత డెవలప్‌మెంట్‌తో ముందుకు సాగుతారు మరియు సదరు భూమి యజమానుల నుండి రిజిస్టర్డ్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (DAGPAs)ను ఎగ్జిక్యూట్ చేయబడును. ఆ తరువాత అందిన అభ్యంతరాలు/క్లెయిమ్‌లు చెల్లవు మరియు నా క్లయింట్ వాటికి కట్టుబడి ఉండరు.

(షాలిని దొంతి), అడ్వకేట్
ఇం.నెం.1-8-678/16, పద్మా కాలనీ, నల్లకుంట, హైదరాబాద్-44.
హైదరాబాద్, తేది: 09.05.2025.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ కనుకుంట గ్రామం, గుమ్మడిదల మండలం, సంగారెడ్డి జిల్లా వద్ద గల సర్వే నెం.168లో ఎక.6-08 గుంటలు, సర్వే నెం.169లో ఎక.6-00 గుంటలు, సర్వే నెం.168లో ఎక.6-00 గుంటలు, సర్వే నెం.169లో ఎక.0-20 గుంటలు, సర్వే నెం.165లో ఎక.0-25 గుంటలు, సర్వే నెం.167లో ఎక.0-13 గుంటలు, సర్వే నెం.165లో ఎక.0-26 గుంటలు, సర్వే నెం.167లో ఎక.1-02 గుంటలు, సర్వే నెం.169లో ఎక.0-20 గుంటలు, సర్వే నెం.165లో ఎక.0-27 గుంటలు, సర్వే నెం.167లో ఎక.0-14 గుంటలు, సర్వే నెం.142లో ఎక.17-27 గుంటలు, సర్వే నెం.167లో ఎక.1-13 గుంటలు, సర్వే నెం.166లో ఎక.2-29 గుంటలు, సర్వే నెం.167లో ఎక.1-16 గుంటలు, సర్వే నెం.170లో ఎక.1-13 గుంటలు, సర్వే నెం.164లో ఎక.0-28 గుంటలు, సర్వే నెం.165లో ఎక.1-29 గుంటలు మరియు సర్వే నెం.166లో ఎక.0-35 గుంటలు విస్తీర్ణం గల ఎక. 50-25 గుంటలు మొత్తం విస్తీర్ణపు భూమి డెవలప్‌మెంట్ చేపట్టాలని ఉద్దేశిస్తున్నారు. పై సదరు భూమి మెసర్స్ న్యూ కౌచిన్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి స్వంతమైనది మరియు స్వాధీనతలో కలదు.

ఎవరికైనా పైన తెలిపిన సదరు భూమిపై ఏదేని క్లెయిమ్‌లు, ట్రిటిల్స్, ప్రయోజనం లేదా ప్రతిపాదిత డెవలప్‌మెంట్‌కు ఏదేని అభ్యంతరం కలిగి ఉన్నచో వారు ఈ ప్రచురణ తేదీ నుండి 7 (ఏడు) రోజులలోగా దిగువ సంతకందారుకు వారి అభ్యంతరాలను పంపాల్సిందిగా సూచించడమైనది. లేనిచో, నా క్లయింట్ సదరు ఆస్తి ప్రతిపాదిత డెవలప్‌మెంట్‌తో ముందుకు సాగుతారు మరియు సదరు భూమి యజమానుల నుండి రిజిస్టర్డ్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (DAGPAs)ను ఎగ్జిక్యూట్ చేయబడును. ఆ తరువాత అందిన అభ్యంతరాలు/క్లెయిమ్‌లు చెల్లవు మరియు నా క్లయింట్ వాటికి కట్టుబడి ఉండరు.

(పి.వెంకట్ రెడ్డి), అడ్వకేట్
ఇం.నెం.1-8-678/16, పద్మా కాలనీ, నల్లకుంట, హైదరాబాద్-44.
హైదరాబాద్, తేది: 09.05.2025.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ కనుకుంట గ్రామం, గుమ్మడిదల మండలం, సంగారెడ్డి జిల్లా వద్ద గల సర్వే నెం.177లో ఎక.0-28 గుంటలు, సర్వే నెం.178లో ఎక.0-33 గుంటలు, సర్వే నెం.177/Fలో ఎక.1-06 గుంటలు, సర్వే నెం.174/Fలో ఎక.0-22 గుంటలు, సర్వే నెం.175/Cలో ఎక.0-28 గుంటలు, సర్వే నెం.177/Aలో ఎక.1-28 గుంటలు, సర్వే నెం.144/Aలో ఎక.3-00 గుంటలు, సర్వే నెం.175/Cలో ఎక.0-30 గుంటలు, సర్వే నెం.177/Dలో ఎక.0-18 గుంటలు, సర్వే నెం.179లో ఎక.1-00 గుంటలు, సర్వే నెం.118/Aలో ఎక.10-00 గుంటలు, సర్వే నెం.118/Cలో ఎక.2-00 గుంటలు, సర్వే నెం.118లో ఎక.7-23 గుంటలు, సర్వే నెం.147లో ఎక.0-34 గుంటలు, సర్వే నెం.123లో ఎక.11-11 గుంటలు, సర్వే నెం.141లో ఎక.2-13 గుంటలు మరియు సర్వే నెం.118/A1లో ఎక.0-06 గుంటలు విస్తీర్ణం గల ఎక.45-00 గుంటలు మొత్తం విస్తీర్ణపు భూమి డెవలప్‌మెంట్ చేపట్టాలని ఉద్దేశిస్తున్నారు. పై సదరు భూమి మెసర్స్ అనెకాంత్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి స్వంతమైనది మరియు స్వాధీనతలో కలదు.

ఎవరికైనా పైన తెలిపిన సదరు భూమిపై ఏదేని క్లెయిమ్‌లు, ట్రిటిల్స్, ప్రయోజనం లేదా ప్రతిపాదిత డెవలప్‌మెంట్‌కు ఏదేని అభ్యంతరం కలిగి ఉన్నచో వారు ఈ ప్రచురణ తేదీ నుండి 7 (ఏడు) రోజులలోగా దిగువ సంతకందారుకు వారి అభ్యంతరాలను పంపాల్సిందిగా సూచించడమైనది. లేనిచో, నా క్లయింట్ సదరు ఆస్తి ప్రతిపాదిత డెవలప్‌మెంట్‌తో ముందుకు సాగుతారు మరియు సదరు భూమి యజమానుల నుండి రిజిస్టర్డ్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (DAGPAs)ను ఎగ్జిక్యూట్ చేయబడును. ఆ తరువాత అందిన అభ్యంతరాలు/క్లెయిమ్‌లు చెల్లవు మరియు నా క్లయింట్ వాటికి కట్టుబడి ఉండరు.

(పి.వెంకట్ రెడ్డి), అడ్వకేట్
ఇం.నెం.1-8-678/16, పద్మా కాలనీ, నల్లకుంట, హైదరాబాద్-44.
హైదరాబాద్, తేది: 09.05.2025.

CAUTION NOTICE

Under the instructions of my client, this public notice is issued to General public, Banks and Financial Institutions by Sanketh Singh Rathod, S/o: Seetal Phool Singh, R/o: 29-1430/12/1A, Road No:5, Nehru Marg, Near Gowri Shankar Apartments Neredmet, Medchal Malkajgiri District, Telangana State- 500056.

My client intends to purchase Plot no: 52, in Survey no: 100 & 101, admeasuring 200 sq.yrds situated at "Sai Krupa Enclave", Nagaram Village, Keesara Mandal, Medchal Malkajgiri District, SRO Keesara. Boundaries of the plot: NORTH: Plot No:53, SOUTH: Plot No: 51, EAST: Plot No: 47, WEST: 30' WIDE ROAD.

My client has paid substantial amount as an advance towards purchase of the above mentioned property to the owner and their representatives with a cash receipt duly acknowledged any person having any right interest or any other claim may approach the undersigned within 7 days from the date of this publication with all the material documents.

After which my client will not be liable or responsible for all cost and consequences arising thereof.

Sd/- **R. VIJAY BHASKAR**
M. SHIIVA KUMAR
NASEERUDDIN AHMED MD
Advocates
Office: # 1-8-161/7, Prenderghast Road, Paradise, Secunderabad-500 003. **Mobile: 984 984 1623**

ధర్మయుద్ధంలో భారత్ గెలవాలి

దేవాలయాల్లో పూజలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ సతీష్‌గౌడ్

కేపీహెచ్‌బీ కాలనీ, మే 9: పాకిస్థాన్‌పై భారతదేశం చేస్తున్న ధర్మ యుద్ధంలో గెలవాలని ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారా వు అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి రామాలయంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు చేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తూ భారతదేశంలోని అమాయక ప్రజలను పొట్టన పెట్టుకుంటున్న పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెపాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. భారత ప్రభుత్వం చేస్తున్న ఈ దాడికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని రాజకీయాలకతీతంగా ప్రజలు సంఘటితంగా, సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశ రక్షణ కోసం పోరాడుతున్న సైనికులకు మద్దతు నివ్వాలని దేశానికి అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ ధర్మ పోరాటానికి దేవుడు అండగా ఉండాలని కోరుకుంటూ పూజలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు, తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు, ఆలయ కమిటీ చైర్మన్ తులసీ రావు తదితరులు ఉన్నారు.

భారత సైనికులు ఆయురారోగ్యాలు కలిగి ఉండాలి ఫతేనగర్ కార్పొరేటర్ సతీష్ గౌడ్

బాలానగర్, మే 9 : పహల్గామ్ దాడికి ప్రతిదాడిగా ఉగ్రవాదంపై భారత ప్రభుత్వం జరుపుతున్న ధర్మ యుద్ధం ఆపరేషన్ సింధూర్, విజయవంతం కావాలని దేశ సైనికులు ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఫతేనగర్ శివాలయానికి వెళ్లి భారత దేశ సైనికులు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలిగి ఉండాలని వారు చేపట్టే ప్రతి కార్యంలోను విజయం సాధించాలని కోరుతూ ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సైనికులా పనిచేయాలని దేశానికి అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కంచి బిక్షపతి, కుక్కల రాము ముది రాజ్, చెరుకు శివశంకర్ గౌడ్, బసవరాజ్, కర్ణాకర్, సతీష్, కురుమయ్య, రవి పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రామాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు



ఫతేనగర్ శివాలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ సతీష్‌గౌడ్

హెచ్చరిక ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ శ్రీ కల్లెం జీవన్ కుమార్ రెడ్డి తండ్రి శ్రీనాథ్ రెడ్డి, వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ప్లాట్ నెం.39, ప్రగతిశీల్, పంచశీల్, రోడ్ నెం.9, సన్‌షైన్ రెసిడెన్సీ ప్రక్కన, హై-టెన్షన్ రోడ్, అల్వాల్, హైదరాబాద్ గారు తన కుమారుడు శ్రీ రాజశేఖర్, భార్య శ్రీమతి సునంద మరియు కూతురు రూప మరియు 2 సాక్షుల సమక్షంలో సంపన్‌బోలె గ్రామం, ముడుచింతలపల్లి మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా వద్ద గల శ్రీ మునుస్వామికి చెందిన ఎక.2-36 గుంటల మొత్తం విస్తీర్ణంలో ఎక.0-36 గుంటల విస్తీర్ణం, సర్వే నెం.68/AAలో వ్యవసాయ మెట్ట భూమిని కొనుగోలు చేయుటకు తగిన అమ్మకం ప్రతిఫలాన్ని చెల్లించి శ్రీ కందన్నగారి మునుస్వామి తండ్రి (స్వర్గీయ) కె.మునప్ప, వయస్సు: 65 సంవత్సరాలు, వృత్తి: వ్యవసాయం, నివాసం: ఇం.నెం.2-21, కోల్తూర్ గ్రామం, శామీర్‌పేట్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా వారితో 18.08.2017 తేదీనాటి, స్వాధీనతతో అమ్మకం ఒప్పందం కుదుర్చుకున్నారు మరియు అది 20.09.2024 తేదీనాటి అమ్మకం ఒప్పందముగా నవీకరించబడినది.

20.09.2024 తేదీనాటి అమ్మకం ఒప్పందం ఇప్పటికీ అమలులో ఉన్నది. అయితే, నా క్లయింట్‌ను మోసం చేయాలనే ఉద్దేశ్యంతో పైన తెలిపిన శ్రీ కదన్నగారి మునుస్వామి తన కుటుంబ సభ్యులతో కలిసి నా క్లయింట్ పేరున అమలు చేసిన అమ్మకం ఒప్పందంను మరుగుపరుస్తూ పైన తెలిపిన సదరు ఆస్తిని అన్యాక్రాంతం చేయుటకు ప్రయత్నిస్తున్నారని నా క్లయింటుకు తెలియవచ్చింది. సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమేనది ఏమనగా, ఈ హెచ్చరిక ప్రకటనను కాదని ఎవరేని వ్యక్తి లేదా పార్టీలు పైన తెలిపిన ఆస్తికి సంబంధించి నా క్లయింట్ విక్రయదారులతో అమ్మకం ఒప్పందం కుదుర్చుకున్నచో వారు తమ స్వంత నష్టపూచీకత్తుపై అలా చేసినవారవుతారు మరియు దాని పరిణామాలకు నా క్లయింట్ బాధ్యులు కారు.

మెసర్స్ జిపి లా ఫర్మ్
ఎ.జగన్ మోహన్ రెడ్డి, అడ్వకేట్
హై కోర్ట్ ఆఫ్ తెలంగాణ
కార్యాలయం: ప్లాట్ నెం. 101, HR రెసిడెన్సీ, రోడ్ నెం. 3, బాలాజీ నగర్,
ఫోన్ నెం. 7386005205.